RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం
మన దేశం..మన హక్కు
తెలుగు దినపత్రిక

## ఏళ్లు గడిచినా పేదల కుటుంబాల ఎక్కౌంట్లో జమకాని ప్రభుత్వ సాయం

అనపర్తి,తూర్పుగోదావరి జిల్లా కోప్పవరం గ్రామంలో పెదకుటుంభాలు ప్రభుత్వ గృహనిర్మాణ పథకం ద్వారా లబ్ధికి అనుమతి పొంది నిర్మాణాలు పూర్తి చేసిన గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం కార్యకర్తలని నిస్సిగ్గుగా సాకు చూపుతూ అనేక కారణాల ప్రభుత్వ లబ్ది సొమ్ముని మీ బ్యాంక్ ఖాతాలో జమ చేసారంటూ కాలం వేళ్ళ బుచ్చారు. వారు సొంత బిడ్డను కోల్పోయి అధికారులు చుట్టూ తిరుగుతూ వారి బాధను వెళ్లబుచ్చుకున్నా కనికరం చూపలేదు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 60 రోజులు గడవక ముందే టీడీపి మాజీ గ్రామ సర్పంచ్ వెంకటరామారెడ్డికి విషయం తెలియడం తో గృహ నిర్మాణ శాఖ అధికారులను ప్రశ్నిస్తే బాధితుల ఖాతాలో ఎప్పుడో డబ్బులు జమ చేశామని చెప్పడంతో వారి బ్యాంక్ ఖాతాలను పరిశీలించినా ఏ విధమైన డబ్బులు జమకాకపోవడం కొసమెరుపు.దీనిపై గృహ నిర్మాణ శాఖ డి ఈ ఈ వేణుగోపాల్ ను ప్రశ్నించగా సమస్య తమ దృష్టికి వచ్చిందని తమ సంబంధిత సైట్లలో చెల్లించినట్లు నమోదైంధని తెలిపారు.ఈ విషయంపై రాజమహేంద్రవరం పిడి కార్యాలయంలో వివరణ తీసుకుంటామని తెలిపారు.భాదితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని వెంకటరామారెడ్డి తెలిపారు

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 91 మంగళవారం 06-08-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# గత ప్రభుత్వ ఇసుక పాలసీపై సీఐడీ విచారణకు ఆదేశించిన చంద్రబాబు



విజయవాడ, ఆగస్టు 5, ఉచిత ఇసుక విధానాన్ని ఛాలెంజ్‌గా తీసుకుంటున్నానని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఉచిత ఇసుక విధానం పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఉచిత ఇసుక విధానంపై ఏపీ సీఎం చంద్రబాబు వెలగపూడిలోని సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ ఇసుక పాలసీపై సీఐడీ విచారణకు ఆదేశించారు.రీచ్‌కు దగ్గరగా స్టాక్ సాయింట్ ఉండాలని సూచించారు. రవాణా ఛార్జీలను నియంత్రించాలని అన్నారు. గ్రామ సచివాలయం కేంద్రంగా ఇసుక రవాణా సాగాలన్నారు. ఇసుక రవాణాకు ధరలు నిర్ధారించాలని తెలిపారు.ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే చార్జీలు వసూలు చేయాలని సూచించారు. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలని న్నారు. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇసుక ధర కన్నా రవాణా ఛార్జే పెరిగిందని చెప్పారు. ఎవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తానని హెచ్చరించారు.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలని అన్నారు. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దని అన్నారు. సహజ వనరుగా ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టు చెప్పినా దాన్ని మభ్యపెట్టే ప్రయత్నంచేశారని అన్నారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయని అన్నారు. సీఐడీ విచారణ చేస్తున్నామని.. విచారణ చేసి నిందితులను శిక్షిస్తామని తెలిపారు. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలన్నారు. చెక్‌డ్యామ్‌లను మరమ్మతు చేయాలని భావిస్తున్నానని.. ముందుగా అన్ని రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చెరువులను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వం గేట్ల మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన ఉండకూడదని సూచించారు.అంతకుముందు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని అన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో విధ్వంసం, బెదిరింపులు చూశామని చెప్పారు. చిన్న తప్పు జరిగితే సరిచేయొచ్చని సూచించారు. కానీ విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే కష్టపడాలని తెలిపారు. మన నిర్ణయాలకు రాష్ట్ర భవిష్యత్తును మార్చే శక్తి ఉందని అన్నారు. మనమంతా కష్టపడితే 2047 నాటికి మూడో అతిపెద్ద ఎకానమీగా ఇండియా ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు.గత ఐదేళ్లలో ఒక్క కలెక్టర్ల కాన్ఫరెన్స్ కూడా పెట్టలేదని చంద్రబాబు మండిపడ్డారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి కాన్ఫరెన్స్ ఉంటుందని చెప్పారు. తాను కూడా సమయపాలన పాటిస్తానని పేర్కొన్నారు. గంటలు గంటలు ఉపన్యాసాలు ఇవ్వనని చెప్పారు. తన పనితీరుపైనా రివ్యూ ఉంటుందని అన్నారు. ఎవరు పనిచేయకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజల నమ్మకానికి న్యాయం చేయాలి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



విజయవాడ, ఆగస్టు 5, ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని తెలిపారు. అమరావతిలో సోమవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే అన్ని తట్టుకుని నిలబడ్డామని పేర్కొన్నారు.బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆట బొమ్మలుగా మార్చేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. పాలన ఎలా ఉండకూడదనే దానికి గత ఐదేళ్ల ప్రభుత్వ తీరు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఒకేరోజు రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా మొదటగా పిఠాపురం నియోజకవర్గంలో చేపడతామని అన్నారు.కలెక్టర్ల వ్యవస్థను గత ప్రభుత్వం ఆట బొమ్మలను చేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేశామని గుర్తుచేశారు. గతంలో ఏపీలో పనిచేయాలంటే గర్వపడ్డవాళ్లు.. ఇప్పుడు అవమానపడే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి, ఉపాధి హామీ పనులు అమలు చేసేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. వేస్ట్ మేనేజ్‌మెంట్, స్వచ్ఛ భారత్, తాగునీరు గ్రామ రహదారుల నిర్మాణంపై మీ సహకారం కావాలని కలెక్టర్లను విజ్ఞప్తి చేశారు.

# ఇసుక ఉచితంగా ఇస్తున్నాం

**గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా జరిగాయి**

**కలెక్టర్ల సదస్సులో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**



అమరావతి: రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గనుల శాఖ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇసుక తవ్వకాలు అనేది ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ఉచిత ఇసుక విధాన నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు ఇసుకను పూర్తి ఉచితంగా ఇస్తోందని చెప్పారు. దీనిపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇసుక రవాణ కోసం కొంత అధనపు ఖర్చు అవుతున్నప్పటికీ అది నామమాత్రమేనని చెప్పారు. ప్రజలకు ఎక్కడా కూడా ఇసుక కొరత లేకుండా ఇసుక లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ యార్డుల్లో దాదాపు 33 లక్షల టన్నుల ఇసుక లభ్యత ఉందని చెప్పారు. ఇసుక కోసం వస్తున్నవారు నిజంగా ఇసుక అవసరమున్నవారా లేదా అనే విషయాలు పరిశీలించాలన్నారు. గత నాలుగేళ్లలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగాయిగత నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగాయని ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. చివరకు ఈ అక్రమ తవ్వకాల విషయంలో సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకోవాల్సి వచ్చిందన్నారు. సుప్రీం కోర్టుకు కూడా తప్పుడు నివేదికలు ఇచ్చారని అలాంటి అధికారులపైన చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవలే ఒక అధికారిని సస్పెండ్ చేశామని చెప్పారు. కలెక్టర్లు కూడా అక్రమ ఇసుక తవ్వకాలు, గనుల అక్రమ తవ్వకాలపైన దృష్టి సారించి అక్రమ తవ్వకాలు, రవాణ అరికట్టడానికి కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఖనిజాల అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనేది గుర్తించామని, దాని ప్రకారం సత్వర చర్యలకుపక్రమించాలని ముఖేష్ కుమార్ మీనా అధికారులకు సూచించారు.

# రూ.3183 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లింపు

**రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఎగనామం**

**జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టిన సిఎం చంద్రబాబు**



అమరావతి,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం రూ.3183 కోట్లు దారి మళ్లించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఇవ్వలేదని, దీనిపై కేంద్రం రూ. 28 కోట్లు ఫైన్ వేసిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లు డైవర్ట్ చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ. 8 వేలకోట్లు రాకుండా చేసిందని విమర్శించారు. కార్పొరేషన్లు రూ.5వేలు కోట్లు, ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ. 3వేల500 కోట్లు రాకుండా మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం, డబ్బులు డైవర్ట్ చేయడం, ÷-లకైమ్ చేయకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోయారని సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ విషయంలో కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. సత్యసాయిబాబా దగ్గర డబ్బులు లేవు అయితే అనంతకు తాగునీరు అందించాలనే తపన ఉందని చెప్పారు. అందుకే రూ.200 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ వాటర్ ప్రాజెక్టులను తన డివోటీస్ అయిన ఎల్ అండ్ టీని పెట్టి మెయింటెయిన్ చేయమని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ తాగునీరు ఇచ్చేందుకు చేయాల్సిన మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వకుండా మూసేశారన్నారు. సత్యసాయి ఓ మంచి ఉద్దేశంతో అప్పగించిన ప్రాజెక్టును ఆయన చనిపోతే మెయింటెనెన్స్ చేయకుండా జీతాలు ఇవ్వకుంగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం టేకప్ చేసి ముందుకు తీసుకెళ్తుందన్నారు. దోమల నివారణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయితీరాజ్, హెల్త్‌లు కోఆర్డినేషన్ చేసుకోవాలని సూచించారు. వేస్ట్ టూ ఎనర్జీ పవర్ ప్రాంట్ పెట్టి ప్రైవుటు వారిని గుంటూరు, విశాఖలలో అట్రాక్ట్ చేశామని చెప్పారు. రూరల్ ఏరియాలో లిక్విడ్ వేస్ట్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూడాలని సూచించారు. వేస్టను కలెక్ట్ చేసి ఇచ్చే బాధ్యత కలెక్టర్లదని, అలా ఇస్తే వారు గార్బేజిని పవర్ కింద మార్చుకుంటామన్నారని తెలిపారు. ఏ మున్సిపాలిటీ ల్లో చెత్త కనపడకూడదని , రోడ్లు అన్ని పీపీపీ పద్ధతిలో నిర్వహణకు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా గుంతలు ఉంటే వారే పూడుస్తారని అన్నారు. అర్బన్ ఏరియాల్లో వయాబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సి ఉంటే ఇస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పైప్ లైన్స్ వేసిన విధానం అన్ ఈవెన్ గా వేశారన్నారు. జలజీవన్ మిషన్‌లో నిధులు కేంద్రం ఇస్తోందని... దీనిలో మన రాష్ట్రం చివరిలో ఉన్నాం వెంటనే దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. దీనిపై టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని పనిచేయాలని సూచించారు. అన్న క్యాంటిన్‌లను సమర్ధంగా నిర్వహించాలని.. దీనికి టీటీడీ మాదిరి డొనేషన్లు వస్తున్నాయని.. వీటికోసం కలెక్టర్లు మరింత ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి : ఈవో పెద్దిరాజు


ఆలయానికి వచ్చే ఇబ్బందులు లేకుండా చూడాలని శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ సిబ్బందిని ఈవో పెద్దిరాజు ఆదేశించారు. క్షేత్రంలో శ్రావణమాసం ప్రారంభోత్సవాల సందర్భంగా క్షేత్ర పరిధిలో పర్యటించి.. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల సిబ్బంది పరస్పర సమన్వయం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తులకు వసతి సౌకర్యం, సులభ దర్శనం, అన్నప్రసాద వితరణతో పాటు క్షేత్ర పరిధిలో పారిశుధ్యం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్



క్రమబద్ధీకరణను ఆయా విభాగాల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. దర్శన ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు.క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, బిస్కెట్స్, అల్పహారం అందించాలని చెప్పారు. దర్శనం క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలు తదితర చోట్ల తొక్కిసలాట జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్న ప్రసాదం కోసం వచ్చే భక్తులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అన్నదాన భవనంలోని భోజనశాలలో తగు ముందస్తు ఏర్పాట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భవనంలో వండిన ప్రతి వంటకం భక్తులందరికీ చేరేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. క్షేత్ర పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగం పర్యవేక్షకులను ఆదేశించారు. ఈ విషయంలో పోలీసుశాఖ సహాయ సహకారాలను తీసుకోవాలని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి మరోసారి నిరాశే.. బెయిల్ ఇప్పట్లో వచ్చేనా?

నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి హైకోర్టులో మరోసారి నిరాశే మిగిలింది. ఆయన దరఖాస్తు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎలాంటి నిర్ణయం చెప్పకుండానే వాయిదా వేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో వైసీపీ నేతల బెయిల్ పిటిషన్లపై కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది.పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేయడం, అడ్డుకోబోయిన టీడీపీ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పల్నాడు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో అరాచకం సృష్టించడం, అడ్డుకోబోయిన సీఐపై దాడి చేసి కేసుల్లో పిన్నెల్లితో పాటు ఆయన తమ్ముడు, అనుచరులపై కేసులు పెట్టారు. ఈ నాలుగింటిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు.ఈ కేసుల్లో పిన్నెల్లి




రామకృష్ణారెడ్డిని జూన్ 26న అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ కేసుల్లో దిగువ కోర్టులో రెండు సార్లు బెయిల్ కోసం ప్రయత్నించగా న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు విధించే ఏ షరతులకు కట్టుబడి ఉంటానని తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. మరి వచ్చే వారం పిన్నెల్లి బెయిల్ విషయంలో న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సంపాదకీయం

మంగళవారం 06-08-2024

## జిఎస్టీపై ఎన్‌డిఎ నేతలు నిలదీయలేరా ?

తుమ్మినా...దగ్గినా జిఎస్టీ.. ఇప్పుడు జిఎస్టీతో దేశ ప్రజలు కుదేలవుతున్నారు. ఏది కొన్నా..తిన్నా జిఎస్టీ వదలడం లేదు. ఫెవికాల్ లాగా అతుకక్కు పోతున్నది. జిఎస్టీ కారణంగా అనేక రంగాలు కుదేలవుతున్నా పట్టించుకోవడం లేదు. విప్లవాత్మక నిర్ణయమని చెప్పుకుంటూ...తీసుకుని వచ్చి..ప్రజలపై రుద్దిన జిఎస్టీ వారి మెడకు గుదిబండగా మారింది. సామాన్యులు, మధ్య తరగతి వారు జలగల్లా పీల్చబడుతున్నారు. జిఎస్టీని విప్లవాత్మకమైన నిర్ణయంగా, ఆర్థిక చోదకశక్తిగా అభివర్ణించుకుంటున్న మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను ఇది ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవడం లేదు. దీనిపై కనీసం సమీక్షించడం లేదు. బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో దీని ప్రభావంతో చితికిపోతున్న ప్రజల ఆర్థిక పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకుని రావడం లేదు. ఇది కేవలం ఉన్నతవర్గాలకు అన్న ప్రచారంతో మోడీ ప్రభుత్వం, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్పించుకుంటున్నారు. ప్రధానంగా, ఇన్సూరెన్స్ రంగం, నిర్మాణ రంగం, రియల్ రంగాలను ఇది పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ ప్రభావం మధ్యతరగతి జీవితాలను ఛిద్దరం చేస్తోంది. ఈ తరుణంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, పశ్చిమ బెంగాల్ సిఎం మమత ఆ బెనర్జీలు తొలిసారి జిఎస్టీ వాతలపై స్పందించారు. నిజానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుసరిస్తోన్న ఆర్థిక విధానాలు, పన్నుల శ్లాబ్, గూడ్స్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) వసూలు చేస్తున్న తీరు అత్యధిక శాతం ప్రజలకే కాదు, సహచర కేంద్ర మంత్రులకు కూడా సంతృప్తి కలిగించడం లేదు. ఇప్పుడు తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. తరవాత మమతా బెనర్జీ గళమెత్తారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ప్రీమియం చెల్లింపుల పై 18శాతం జిఎస్‌టిని వసూలు చేస్తుండటాన్ని వీరు వ్యతిరేకించారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీతారామన్‌కు గడ్కరీ లేఖ రాశారు.వెంటనే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ తదితరులంతా లేవనెత్తాలి. జిఎస్టీ వల్ల ఏయే రంగాలు, ప్రజలు ఎంతగా దెబ్బ తింటున్నారో చెప్పాలి. ప్రధాని మోడీతో చర్చించాలి. తెలుగు రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, వర్మ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కూడా కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. బిజెపి ఎంపిలు ముందు వరసలో నిలవాలి. అలాగే నిర్మాణరంగంపైనా జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు ఇల్లు కొనుక్కోలేని దుస్థితిలో ఉన్నారు. నిర్మాణరంగంపై జిఎస్టీని తగ్గిస్తే తప్ప మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోలేరు. ఇనుము, సిమెంట్, ప్లైవుడ్, పెయింట్స్ లాంటి వాటిపై విపరీతంగా జిఎస్టీ వసూళ్లు చేస్తున్నారు. జిఎస్టీ భారాలపై గడ్కరీ, మమతా బెనర్జీలు వెలిబుచ్చిన అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సాక్షాత్తు కేంద్ర మంత్రే జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని సూచించడం ప్రభుత్వాన్ని ఒక విధంగా హెచ్చరించడమే. జీవిత బీమా, ఆరోగ్య బీమా ఈ రెండిటిపైనా జిఎస్‌టిని విధించడం ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా పరిణమించిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై ఏకంగా 18 శాతం జిఎస్‌టి విధించడం దేశప్రజల ఆరోగ్యభద్రతను ప్రభావితం చేస్తున్నట్టు గడ్కరీ అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైన మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టి వసూలు చేయడం ప్రతిబంధకంగా మారిందని లేఖలో స్పష్టం చేశారు. ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టిని విధించడం తో బీమారంగం తీవ్రంగా దెబ్బతింటోందని, నాగపూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసి) ఎంప్లాయిస్ యూనియన్ నితిన్ గడ్కరీకి ఇటీవలనే ఓ వినతి పత్రాన్ని సమర్పించింది. అది గడ్కరీని తీవ్రంగా ప్రభావితం చేసింది. నాగ్‌పూర్ నుంచే నితిన్ గడ్కరీ లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. జీవిత బీమా ప్రీమియంపై జిఎస్‌టి విధించడం అంటే ప్రజలను అనిశ్చిత వాతావరణంలోకి నెట్టేసినట్టయిందని, కుటుంబానికి ఎంతో కొంత రక్షణ కల్పించాలనుకునే ప్రతి మధ్యతరగతి కుటుంబీకుడు దీనివల్ల తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నాడని,నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టం చేసింది. ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేస్తే వారిని మళ్లీ జీవిత బీమా, ఆరోగ్య బీమా కవరేజీల వైపు ఆకర్షితులను చేయవచ్చని తేల్చిచెప్పింది. ఇదే విషయాన్ని నితిన్ గడ్కరీ.. నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో వివరించారు. గడ్కరీ లేక రాసిన ఒకటి రెండు రోజుల్లోనే మమతా బెనర్జీ కూడా తీవ్రంగా స్పందించారు. ముందుగా ఈ రెండు విషయాల్లో జిఎస్టీ తొలగించాలని గళం వినిపంచారు. ఈ క్రమంలో ఇప్పుడు కేంద్రమంత్రులు కూడా దీనిపై గళం విప్పాలి. విపక్షనేత రాహుల్ జిఎస్టీ గురించి మాట్లాడుతుంటే అధికార పక్షం ఎదురుదాడి చేసింది. దీనిగురంచి నిర్మలా సీతారామన్ కనీసం ప్రస్తావన కూడా చేయలేదు. నెలక లక్షా 60 వేల కోట్ల కనీస రాబడి రావడంతో జిఎస్టీ గురించి చంకులు గద్దుకుంటున్న పాలకులు , దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని, విమానాల్లో తిరుగుతూ.. ప్రజల సొమ్ములతో జీతాలు పెన్షన్లు తీసుకుంటున్న ఎంపిలకు, మంత్రులకు జిఎస్టీ బాధలు పట్టడం లేదు. చేనేతపై జిఎస్టీ తొలగించాలని గతంలో అనేక విన్నాపాలు వచ్చినా పట్టించుకోలేదు. పాలు,పెరుగులను కూడా వదలకుండా పన్నులు వేయడం జుల్లు పన్నును జ్ఞప్తికి తెస్తున్నది. ఈ విషయం లో పాలకులు జిఎస్టీపై చర్చించాలి. ఇదిలా ఉండగా బీమా ఉత్పత్తులపై, ముఖ్యంగా ఆరోగ్యం, టర్మ్ ఇన్సూరెన్స్‌పై జిఎస్‌టిని హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఉందని మాజీ ఆర్థికసహాయ మంత్రి జయంత్ సిన్హా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. రూ. 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్లుగా నిర్ణయించిన బీమా పరిశ్రమ మూలధన అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తరపున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఆన్ ట్యాప్ ' బాండ్లను జారీ చేయవచ్చని కూడా సూచించింది. జిఎస్‌టి అధిక రేట్ల వలన ప్రీమియం భారం అధికమవుతుందని, ఇది బీమా పాలసీలను పొందడంలో ఆటంకానికి దారి తీస్తున్నదని కమిటీ సూచించింది. ఆరోగ్యబీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరణ సూచనను పరిశీలించాలని ఆర్థికమంత్రి సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు.

# టీడీపీకి దగ్గరవుతున్న వామపక్షాలు


విజయవాడ, ఆగస్టు 5, చంద్రబాబు నాయుడు పూర్వాశ్రమం కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1979 ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కూడా వ్యవహరించారు. అటు తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. అంచలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. టిడిపి అధినేతగా సుదీర్ఘకాలం వ్యవహరిస్తూ వచ్చారు.అయితే ఈ కాంగ్రెస్ ద్వారా అయితే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.. అదే పార్టీని విభేదించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా మారారు.కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో ఇండియా కూటమిగా ఉంది. వ్యతిరేక కూటమి అయిన ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీలో చంద్రబాబు పట్ల సాఫ్ట్ కార్నర్ కనిపిస్తోంది. దీనికి జగన్ వైఖరి కారణం. గత ఐదేళ్లుగా జగన్ అనుసరించిన విధానాలతో.. చంద్రబాబు బెటర్ అన్న ఆలోచనలోకి వచ్చారు కాంగ్రెస్ నేతలు. ఏపీలో ప్రస్తుతం కూటమిని వ్యతిరేకిస్తోంది కేవలం వైసీపీ మాత్రమే. మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు సానుకూలంగానే ఉన్నాయి. ఇది ముమ్మాటికీ చంద్రబాబుకు కలిసొచ్చే కాలమే. గతంలో ప్రజల్లోనే చంద్రబాబుపై ఒక రకమైన వ్యతిరేక భావన ఉండేది. కానీ ఐదేళ్ల వైసిపి పాలన చూసేసరికి చంద్రబాబు లో ఉన్న పాలనా దక్షత బయటపడింది. మిగతా రాజకీయ పార్టీల్లో సైతం చంద్రబాబు పట్ల ఉన్న అభిప్రాయం మారింది. వామపక్షాలు టిడిపి కూటమి పాలన సవ్యంగా సాగాలని కోరుకుంటున్నాయి. నేరుగా ఆ పార్టీల నేతలు చంద్రబాబును కలిసి అభినందనలు కూడా తెలిపారు. సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు. గత ఐదేళ్లుగా జగన్ తమను దగ్గరకు కూడా రానివ్వలేని విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే తమను పిలిచి వినతి పత్రాలు తీసుకోవడానికి వారు ఆహ్వానిస్తున్నారు. పిసిసి మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రఘువీరారెడ్డి చంద్రబాబు పాలనను మెచ్చుకున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో రఘువీరారెడ్డి సీనియర్ మంత్రి. చంద్రబాబును వ్యతిరేకించే నేత కూడా. చిరకాల ప్రత్యర్థిగా కూడా నిలిచారు. అటువంటిదిసీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గ మడకశిరలో పర్యటించగా అభినందనలు తెలిపారు. ఎటువంటి ఆర్భాటం చేయకుండా, జన సమీకరణ లేకుండా సమావేశం నిర్వహించారని మెచ్చుకున్నారు. మడకశిర అభివృద్ధికి అవసరమైన శక్తియుక్తులను చంద్రబాబుకు ఆ భగవంతుడు కల్పించాలని కోరారు రఘువీరారెడ్డి. ఆయనచేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయిచిరకాలం చంద్రబాబును వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీ. కానీ తొలిసారిగా 2018లో కాంగ్రెస్ పార్టీతో జత కలిసింది టిడిపి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. కానీ ప్రతికూల ఫలితాలు వచ్చాయి. బిజెపితో విభేదించి 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ కు స్నేహ హస్తం అందించారు చంద్రబాబు. కానీ ఆ ప్రయోగం ఫలించలేదు. వికటించింది కూడా. అటు తరువాత కాంగ్రెస్ నుంచి జారుకున్నారు చంద్రబాబు. ఏపీలో బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏలో చేరారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు పట్ల వ్యతిరేక భావన ఏర్పరచుకోలేదు.చంద్రబాబు విషయంలో ముమ్మాటికి జగనే కారణం.ఒక రాజకీయ పార్టీలుగా కాంగ్రెస్ తో పాటు వామప క్షాలను గౌరవించలేదు. 2014లోప్రతిపక్షంలో ఉన్న వైసిపి.. తోటిపక్షాలుగా కాంగ్రెస్, వామపక్షాలను కలుపుకు వెళ్లే ప్రయత్నం చేయ లేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సైతం.. గౌరవించిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ పార్టీని పురుగు కంటే హీనంగా చూశారు. వామపక్షాల ఉద్యమాలను అణచివేశారు. అందుకే ఇప్పుడు తమకు ప్రత్యర్థి అయిన బిజెపి కూటమిలో ఉన్నా.. చంద్రబాబును ఆ రెండు పార్టీలు గౌరవించడానికి అదే కారణం.

# ట్రాప్ లో వైసీపీ...



విజయవాడ, ఆగస్టు 5, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని చంద్రబాబు ఎందుకు చెబుతున్నట్టు? క్లిష్ట పరిస్థితుల్లో పథకాలు అమలు చేయలేమని అనుమానం ఎందుకు వ్యక్తం చేస్తున్నట్టు? దీని వెనుక వ్యూహం ఉందా? లేకుంటే వైసీపీని ఇరికించే ప్రయత్నమా? మరి లేకుంటే ట్రాప్ చేస్తున్నట్టా? పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారు. వాటికి మించి కొన్ని రకాల హామీలు ఇచ్చారు. కానీ ఇంతవరకు అమలు చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు గడుస్తున్నా సంక్షేమ పథకాల విషయంలో ఆశించిన స్థాయిలో అడుగులు వేయలేకపోతున్నారు. పనిలో పనిగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారు. అంతటితో ఆగకుండా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వైసిపి దారుణంగా మార్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనినే వైసిపి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నారని పోస్టులు పెడుతోంది. అయితే ఈ క్రమంలో వైసిపి చంద్రబాబు ట్రాప్ లో పడినట్లు తెలుస్తోంది. పథకాలు అమలు చేయకపోవడంపై విస్తృత ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో కొన్ని పథకాలను అమలు చేసి వైసిపిని ఇరుకున పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అయితే అది తెలియని వైసీపీశ్రేణులు ప్రచారం చేసుకుంటున్నాయి. అయితే చంద్రబాబు పథకాలు అమలు చేయకపోవడం కంటే.. వైసిపి హయాంలో ఆర్థిక పరిస్థితి దిగజారింది అన్న అంశమే ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. ఇది తప్పకుండా మైనస్ చేస్తుందని.. చంద్రబాబు ఆడుతున్న మైండ్ గేమ్ ను అర్థం చేసుకుంటే వైసీపీకే నష్టమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సామాజిక పింఛన్ మొత్తాన్ని పెంచి అమలు చేయగలిగారు చంద్రబాబు. వృద్ధాప్య వితంతు పింఛన్ ను 3000 నుంచి 4 వేల రూపాయలకు పెంచగలిగారు. దివ్యాంగులకు సంబంధించి 6 వేలకు పెంచారు. అనారోగ్యం గురైన వారు, మంచానికి పరిమితమైన వారి విషయంలో సైతం పింఛన్ అమాంతం పెంచి అందించగలిగారు. వైసిపి రాష్ట్రాన్ని ఆర్థికంగా దిగజార్చినా తాను అమలు చేసిన విషయాన్ని ఇప్పుడు చంద్రబాబు ప్రస్తావిస్తున్నారు. వరుసగా రెండో నెల సైతం పింఛన్లు విజయవంతంగా అందించి ప్రజల్లో వ్యతిరేకత లేకుండా చేసుకోగలిగారు.అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 100 క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. వీటికి సంబంధించి ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. కచ్చితంగా ఆగస్టు 15 నాటి నుంచి అన్న క్యాంటీన్లలో భోజనాలు, అల్పాహారాలు ప్రారంభం కానున్నాయి. దీనిని కూడా ప్రచారాస్త్రంగా మార్చుకోనున్నారు చంద్రబాబు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా తాను అమలు చేసి చూపించానని చంద్రబాబు చెప్పుకొనున్నారు.ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం ప్రారంభించేందుకు కసరత్తు పూర్తయింది. ప్రతినెల 250 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు చంద్రబాబు. అయితే ఆధార్ కార్డుతో ప్రయాణానికి వీలు కల్పించాలా? లేకుంటే ప్రత్యేక కార్డులు జారీ చేయాలా? అన్నది నిర్ణయించనున్నారు. దీనిని సైతం చంద్రబాబు ప్రచారానికి వాడుకునే అవకాశం ఉంది. జగన్ ఎన్ని రకాలుగా రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినా.. ఈ రాష్ట్ర ప్రజల కోసం తాను ఈ పథకాలను అమలు చేస్తున్నానని చెప్పుకునే అవకాశం ఉంది. ఇది తెలియని వైసిపి.. చంద్రబాబు పథకాలు అమలు చేయడం లేదని ప్రచారం చేయడం ద్వారా.. చంద్రబాబు ట్రాప్ లో పడినట్లు అయింది. దీనిని వైసిపి ఎలా అధిగమిస్తుందో చూడాలి.

# విశాఖకు బొత్స



### అర్థం కాని వైసీపీ వ్యూహం

విజయనగరం, ఆగస్టు 5, విశాఖ విషయంలో వైసీపీ అంచనాలు తప్పుతున్నాయి.పార్టీ ఆవిర్భావం నుంచి విశాఖపట్నం పట్టు సాధించడానికి జగన్ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. 2014 ఎన్నికల్లో తన తల్లి విజయమ్మను విశాఖ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయించారు జగన్. కానీ ఆమె బిజెపి అభ్యర్థి హరిబాబు చేతిలో ఓడిపోయారు.ఆ పరాభవాన్ని జగన్ తట్టుకోలేక పోయారు.అందుకే కొణతాల రామకృష్ణ లాంటి నేతను పక్కన పెట్టారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీచినా.. విశాఖలో మాత్రం తెలుగుదేశం పార్టీ ఉనికి చాటుకుంది. విశాఖ నగరంలోని నాలుగు నియోజకవర్గాలను ఆ పార్టీ అభ్యర్థులే కైవసం చేసుకున్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి సైతం స్వల్ప మెజారిటీతోనే గెలవగలిగారు. అప్పట్లో జనసేన భారీగా ఓట్లు చీల్చడంతో గ్రామీణ నియోజకవర్గాల్లో సైతం వైసిపి గెలవగలిగింది. జగన్ ఎంతగానో విస్మయం చెందారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ విశాఖ వేదికగా రాజకీయాలు చేయడం ప్రారంభించారు. అమరావతిని నిర్వీర్యం చేశారు. పాలనా రాజధానిగా విశాఖపట్నం ప్రకటించారు. అయినా సరే విశాఖ ప్రజలు, ఉత్తరాంధ్రవాసులు ఈ నిర్ణయాన్ని స్వాగతించలేదు. వైసీపీని ఆదరించలేదు. ఇది 2023 మార్చిలోనే స్పష్టమైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే టిడిపికి టర్నింగ్ పాయింట్ కూడా అదే. కానీ ఎన్నికల్లో అయితే వైసీపీకి ఘోర పరాజయం ఎదురైంది. విశాఖలోని అన్ని నియోజకవర్గాల్లో 40 వేల పైచిలుకు మెజారిటీలు నమోదయ్యాయి తెలుగుదేశం పార్టీకి. గాజువాకలో అయితే ఏకంగా 95 వేల మెజారిటీతో టిడిపి అభ్యర్థి గెలిచారు.విశాఖ జిల్లా విషయంలో జగన్ ఆలోచన మరోలా ఉంటుంది. ముఖ్యంగా నాన్ లోకల్ నాయకులను బలవంతంగా రుద్దడం వల్లే ప్రతికూల ఫలితాలు వచ్చినట్లు తెలుస్తోంది. 2014 ఎన్నికల్లో తన తల్లి విజయమ్మను పోటీగా నిలబెట్టారు. అప్పట్లో టిడిపి రాయలసీమ సంస్కృతిని తెరపైకి తెచ్చింది. 2019లో సైతం ఎం వివి సత్యనారాయణ ను ఎంపీగా పోటీ చేయించారు. ఆయనపై సైతం నాన్ లోకల్ ముద్ర ఉంది. అయినా సరే ఆ ప్రభంజనంలో కొద్దిపాటి ఓట్లతో ఎంపీగా గెలవగలిగారు. ఈ ఎన్నికల్లో పొరుగు జిల్లాకు చెందిన బొత్స ఝాన్సీ లక్ష్మిని ఎంపీగా పోటీ చేయించారు. ఆమె సైతం ఓడిపోయారు.విశాఖ జిల్లాలో వైసీపీకి హేమా హేమీలైన నాయకులు ఉండేవారు. కానీ జగన్ చేజేతులా వారిని దూరం చేసుకున్నారు. కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు వంటి సీనియర్లు సేవలందించేందుకు సిద్ధంగా ఉండేవారు. కానీ వారిని వినియోగించుకోలేకపోయారు. గతంలో స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా వరుదు కళ్యాణిని ఎంపిక చేశారు.ఆమె సైతం శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత.ఇప్పుడు అదే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పొరుగు జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ ను ఎంపిక చేశారు. దీంతో స్థానిక నేతల్లో అసంతృప్తి ప్రారంభమైనట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎమ్మెల్సీని ఎలాగైనా కైవసం చేసుకోవాలని జగన్ భావిస్తున్నారు. ముందుగానే బొత్సను అభ్యర్థిగా ప్రకటించి ఎన్నికల సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. అయితే అదే జిల్లాకు చెందిన కోలా గురువులు ఎమ్మెల్సీ పదవి పై ఆశలు పెట్టుకున్నారు.

## ఆగస్టు 15 నుంచి 3 పథకాలు...

విజయవాడ, ఆగస్టు 5, ఏపీలో కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు పోవడం లేదు.అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ పాలనపై దృష్టి పెట్టారు.మంత్రుల సైతం తమ శాఖలపై పట్టు పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణం పై సైతం చంద్రబాబు దృష్టి పెట్టారు.కేంద్రం నుంచి 15 వేల కోట్ల రూపాయలు సాయం పొందగలిగారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సైతం వేగవంతం అవుతున్నాయి. అదే సమయంలో రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రత్యేక నిధులు ప్రకటించింది.అక్కడ సైతం మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అన్నీ బాగానే ఉన్నా.. సంక్షేమ పథకాల విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో ప్రకటనలు రావడం లేదు.ఈ తరుణంలో ఒక ప్రచారం అయితే జరుగుతోంది.ఆగస్టు 15 నుంచి మూడు కీలక పథకాలకు సంబంధించి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అన్న క్యాంటీన్ల ప్రారంభం,అమ్మకు వందనం,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. ఈ మూడు పథకాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కసరత్తు చేస్తున్నారు. సీఎం గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు కీలకమైన ఐదు ఫైళ్లపై సంతకాలు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపును అమలు చేసి చూపించారు. డీఎస్సీ పోస్టులు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి అనుకున్నది సాధించారు. ఇప్పుడు కీలకమైన మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం పథకాలను ప్రకటించి అనుకున్న హామీలను నెరవేర్చిన ఘనతను అందుకోనున్నట్లు తెలుస్తోంది. 2014 టిడిపి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 183 అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. ముఖ్యంగా నగరాలతో పాటు పట్టణాల్లో క్యాంటీన్లు సక్సెస్ అయ్యాయి. ఐదు రూపాయలకే భోజనం తో పాటు అల్పాహారం అందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు నిలిచిపోయాయి. ఆ భవనాలు సైతం మూలకు చేరాయి. అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లు తెరిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈ ఆగస్టు 15న దాదాపు 100 క్యాంటీన్లను తెరవనున్నారు. సెప్టెంబర్ లో మిగతా 83 తెరుచుకోనున్నాయి. డిసెంబర్ నాటికి మరో 40 క్యాంటీన్లను జరిపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. కర్ణాటక తో పాటు తెలంగాణ ప్రభుత్వాలు సైతం ఈ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో ఏపీ అధికారులు ఆ రెండు రాష్ట్రాలకు వెళ్లి అధ్యయనం చేశారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా నెలకు సగటున 250 కోట్ల రూపాయల భారం పడుతుందని ఒక అంచనా వేశారు. అయితే ఆధార్ కార్డు ప్రాతిపదికన ప్రయాణం కల్పించాలా? లేకుంటే ప్రత్యేక కార్డులు జారీ చేయాలా? అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ పథకాన్ని ఆగస్టు 15 నుంచి ప్రారంభించి అవకాశము ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.తల్లికి వందనం పథకం సైతం ఆగస్టు 15 నుంచి ప్రారంభించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 20 వేల రూపాయల చొప్పున చదువుకు సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై 50 రోజులు దాటుతోంది. దీంతో ఈ పథకం అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ పథకానికి సంబంధించి అదేరోజు కార్యాచరణ ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి అయితే ఎన్నికల్లో ఇచ్చిన మూడు హామీలకు సంబంధించి పథకాలు అమలు చేస్తుండడం విశేషం.

## కాంగ్రెస్ గూటికి మరో ఆరుగురు

హైదరాబాద్, ఆగస్టు 5, (న్యూస్ పల్స్) వరుస దెబ్బలతో బీఆర్ఎస్ రోజురోజుకూ కుదేలవుతోంది. ఎంతగా కట్టుదిట్టం చేసినా ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోయారు. ప్రస్తుతం 29 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు ఆ పార్టీలో. సీఎం రేవంత్ రెడ్డి పంతం పట్టారు. ఎలాగైనా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలనందరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చేందుకు..ఆ పార్టీలో మరో పది మంది ఎమ్మెల్యేలు బయటకు వస్తే పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేసేయొచ్చనే ఆలోచనలో ఉన్నారు రేవంత్ రెడ్డి. త్వరలోనే మరిన్ని వలసలు ఉంటాయని అనుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అగ్రనేతలు తమ పార్టీ వారిని బుజ్జగిస్తున్నారు. ఇకపై వలసలు లేకుండా జాగ్రత్త వహించాలని ..ముందుగానే వారితో సంప్రదింపులు చేస్తున్నారు. మొన్నటికి మొన్న సబితా ఇంద్రారెడ్డి కూడా పార్టీ మారబోతున్నారని పుకార్లు రావడంతో సబితను పార్టీ మారకుండా చేయగలిగారు.పార్టీ మారిన అభ్యర్థులపై ఫిరాయింపుల చట్టం అమలు చేయాలని చూస్తున్నారు. నయానో భయానో చెప్పి ఉన్న ఎమ్మెల్యేలు జారిపోకుండా చేద్దామనే యోచనలో ఉన్నారు. అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా బీఆర్ఎస్ అగ్రనేతల గుండెల్లో మరో ఆరుగురు ఎమ్మెల్యేలు జారిపోతారనే భయం పట్టుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలలో ఎవరెవరు ఎమ్మెల్యే లు అనుచితంగా ప్రవర్తించారో, ఎవరెవరు అన్ పార్లమెంటరీ వర్డ్స్ వాడారో, సమావేశాలకు ఆటంకం కలిగించిన వారెవరో అనేది సీసీ కెమెరాల ఆధారంగా నివేదికలు తయారవుతున్నాయి. కొత్తగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంయమనం కోల్పోయి సభలో ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు వీరందరిపై లిస్ట్ రెడీ అవుతోంది. రేవంత్ రెడ్డి ఇటీవల మాట్లాడుతూ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయబోతున్నట్లు హింట్ ఇచ్చారు. వారంతా పదేపదే సభా నియమాలు ఉల్లంఘించారంటూ త్వరలోనే వారిపై వేటు పడనుందని అనడంతో బీఆర్ఎస్ లీడర్లు అదిరిపోతున్నారు.ఎవరిపై వేటు పడనుందో..ఎవరెవరి సభ్యత్వం రద్దు కానుందో అని ఆందోళన పడుతున్నారు. గతంలో కేసీఆర్ చేసిన పనే ప్రస్తుతం రేవంత్ రెడ్డి కూడా చేయబోతున్నారని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తల్లో నాటి సీఎంగా ఉన్న కేసీఆర్ అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఇదే అస్త్రాన్ని ప్రయోగించారు. దాని ప్రకారం సభ్యత్వాలను కోల్పోయారు నాటి కాంగ్రెస్ నేతలు. వీరిలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ లు ఉన్నారు. నాటి స్పీకర్ వీరి సభ్యత్వాలను రద్దు చేశారు. సభాహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని..సభా మర్యాదలు పాటించలేదనే సాకుతో వీరి సభ్యత్వాలను రద్దు చేశారు.ఇప్పుడు కూడా కేసీఆర్ అనుసరించిన వ్యూహమే సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తారా అని అంతా అనుకుంటున్నారు. రేవంత్ వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చేవిగా ఉన్నాయి. ఇప్పుడు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వం కోల్పోతే బీఆర్ఎస్ బలం 23కు పడిపోతుంది. ఇంక ఓ ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోతే బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసే ఛాన్స్ ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత డిసెంబర్ నెలలో ఆరు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి.

# వ్యవసాయ కూలీలకు కరువు

విజయవాడ,ఆగస్ట్5 : కిలో బియ్యం పథకంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దుబారా జరుగుతోంది. పోడీపడి పాలకులు ఉచిత పథకాలను వరదలా పారిస్తున్నారు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్ను డబ్బులు పందేరం చేస్తున్నారు. ఎపిలో గత సిఎం జగన్ హయాంలో బటన్ నొక్కితే..కెసిఆర్ బటన్ నొక్కకుండానే పంచారు. అందుకే ఇద్దరు సిఎంలు కలసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో ఖజానా ఎప్పుడో ఖాళీ అయ్యింది. ఇప్పుడు అప్పులు భూతంలా వెంటాడుతున్నాయి. ఇదేమిటని అడిగితే ..అప్పులు చేయకుంటే ఎలా అని ఎదురుదాడి చేసారు. అప్పులతో ఆస్తులు సృష్టిస్తున్నామని, పేదల కడుపు నింపుతున్నామని ఘనంగా చెప్పుకున్నారు. సబ్సిడీ పథకాలకు ప్రజలను అలవాటు చేసి వారిని నిర్వీర్యులుగా చేయడంలో నేటికీ ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలు దొరకడం కష్టంగా మారింది. వ్యవసాయ కూలీల సంగతి చెప్పనక్కర్లేదు. ధరల విషయంలో పల్లెలకు పట్టణాలకు తేడా లేకుండా పోయింది. కూలీనాలీ చేసుకునే వారు కిక్కులేనిదే ఉండడం లేదు. దీంతో సంపాదించిన దాంట్లో అధిక భాగం తాగడానికే తగలేస్తున్నారు. ఉపాధిహామీ కింద నిర్మాణాత్మక పనులు చేయించాలన్న డిమాండ్‌పై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న వినతులను పక్కన పెట్టింది. ఉపాధి హామీకింద ఏటా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నా ..పనికి తగ్గట్లుగా చేసిన పనులు జరగడం లేదు. దీనిని సమీక్షించాలన్న కనీస పరిజ్ఞానం కూడా ప్రభుత్వానికి కలగడం లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు కరువయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కూలీలు ఎందుకు దొరకడం లేదన్న విషయం ప్రపంచాన్ని సైతం ఆందోళనకు గురి చేస్తోంది. దీన్ని ఎలా అధిగమించాలో ఆలోచన చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా రూపాయికే కిలో బియ్యం పథకాన్ని కొనసాగించడం సబబుకాదని గుర్తించడం లేదు. రూపాయి బియ్యం తినేవారు ఇప్పుడు రాష్ట్రాల్లో లేరు.

## గ్రామాల్లో వ్యవసాయ పనులకు ఇబ్బందులు
## ఉపాధిని అనుసంధానం చేయాలన్న డిమాండ్
## రూపాయి బియ్యం పథకం దుబారాపై
## నోరుమెదపని పాలకులు

ఈ పథకాన్ని పునః సమీక్షించడం వల్ల వేలకోట్ల రూపాయల వృధాను అడ్డుకోవచ్చు. అయినా సమీక్షించడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సాహసించడం లేదు. రూపాయికి కొత్తతిమీర కట్ట కూడా రాని రోజుల్లోఈ పథకం కోసం వేలకోట్లు ప్రజల ధనాన్ని దుబారా చేస్తున్నారు. ఈ బియ్యం పథకం ప్రభుత్వాలకు గుదిబండగా మారినా ఓటు బ్యాంక్ కోసం దీని జోలికి వెళ్లడం లేదు. ఓట్లతో ముడిపడి ఉన్న ఈ పథకాన్ని తొలగించాల్సిందే. తెలుగు రాష్ట్రాల ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతున్న కిలో రూపాయి బియ్యాన్ని తక్షణం తొలగించడం ద్వారా ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవాలి. బహిరంగ మార్కెట్‌లో కిలో 60 రూపాయల బియ్యం అమ్ముతున్నారు. ఇంత వ్యత్యాసంతో బియ్యం అందిస్తున్నా పేదలు ఈ బియ్యాన్ని అమ్ముకోవడం ద్వారా వ్యాపారాం చేస్తున్నారు. ఆర్థిక మాంద్యంతో అతలాకుతలం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకంపై సమీక్షించి అక్రమాలను అరికట్టాలి. కొందరికి ఈ పథకం వరంగా మారింది. బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు కిలో రూపాయికే ఇస్తున్న చౌక బియ్యం అక్రమంగా రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నాయి. ఇటీవల ఎపిలో ఇలా సరిదహద్దులు దాటుతున్న బియ్యాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టుకున్నారు. పేదలు కడుపునిండా తినాలన్న ఈ పథకం ఇప్పుడు కొందరికి వ్యాపారంగా మారింది. మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. అలాగే రీసైక్లింగ్ పేరుతో సన్నబియ్యంగా మార్చి అమ్ముకునే వ్యాపారంగా మారింది. చెక్‌పోస్టులు,తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేక పోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం జోరుగా సాగుతోందన్నది కఠోర సత్యం. ఫలితంగా పేదలపేరుతో సర్కార్ అందచేస్తున్న బియ్యం అక్రమార్కులకు వ్యాపారంగా మారింది. ఇక కొందరు ఈ బియ్యాన్ని అమ్ముకునిసన్నబియయం కొనుక్కుని తింటున్నారు. చాలామంది తెల్ల రేషన్ కార్డుదారులు ఈ బియ్యాన్ని అమ్ముకోవడానకే ఇష్టపడుతున్నారు. అందుకే బియ్యం కార్డులు కావాలని ఆందోళనలు చేస్తున్నారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు సంగతి ఎలా ఉన్నా లక్ష్యం మాత్రం నీరుగారుతోంది. తద్వారా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న నిధులు వృధా అవుతున్నాయి. బియ్యం పథకం కోసం సబ్సిడీ రూపంలో వేలకోట్లతో పాటు పెద్ద యంత్రాంగం పనిచేయాల్సి వస్తోంది. ఇలాంటి దుబారాను అరికట్టి నిజమైన పేదలకు లబ్ధి చేకూర్చేలా కార్యాచరణ చేయాలి. బియ్యం పథకాన్ని ఎత్తేసే ఆలోచన చేస్తే మంచిది. రూపాయికి విలువ లేని సమయంలో కిలో బియ్యాన్ని అందచేసి అక్రమాలకు తావీయకుండా దీనిని ఎప్పుడో తొలగించాల్సింది. రైతు బజార్లను పటిష్టం చేసి అక్కడే అన్ని సరకులను తక్కువ ధరలకు అమ్మితే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసినవారం అవుతాం. అంతేగాని రూపాయికే బియ్యం ఇచ్చి వృధాను ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. ఉమ్మడి ఎపిలో సబ్సిడీ బియ్యం ధరను పెంచినందుకు అప్పట్లో సిఎంగా ఉన్న చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆరోజుల్లోనే ఆయన దీనిని ఐదు రూపాయలకు పెంచారు. కానీ ఇప్పుడు రూపాయికే బియ్యం కావడంతో అక్రమ వ్యాపారానికి తెరతీసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం సేకరణ తలకు మించిన భారంగా మారింది. జాతీయ భద్రత చట్టం కింద కొంత కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతోంది.


# ఫైల్స్ లెక్కేంటీ..?

## మాయం... ఫైఆరా

విజయవాడ, ఆగస్టు 5,అమరావతి రాజధాని నిర్మాణానికి నాడు టిడిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ (సిఆర్డిఏ)ను ఏర్పాటు చేసింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా చేసిన చంద్రబాబు.. అక్కడ నిర్మాణ పనులు ప్రారంభించారు. సిఆర్డిఏ ను మరింత పటిష్టం చేశారు. అప్పట్లో టిడిపి ప్రభుత్వం అమరావతికి సంబంధించి కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది. అయితే ఇప్పుడు అదే కార్యాలయంలో టిడిపి హయాంనాటి ఫైళ్లు మాయం కావడం ఆందోళన కలిగిస్తోంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి కేంద్రంగా అవినీతి జరిగిందని ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై టిడిపి ముఖ్య నేతలపై కేసులు కూడా నమోదయ్యాయి. అప్పట్లో సిఆర్డిఏ ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విచారణ కోసం పలు ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో కొన్ని ఇప్పుడు కనిపించడం లేదు. దీంతో సిఆర్డిఏ అధికారులు ప్రభుత్వానికి ప్రత్యేకంగా నివేదించినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత.. ఎక్కడికక్కడే ఫైళ్లు మాయం కావడం.. అగ్ని ప్రమాదాలు సంభవించి దగ్ధం కావడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం అమరావతి నిర్మాణాలపై నిపుణుల నివేదికలు, మరోవైపు సిఆర్డిఏ సమీక్షలు సీరియస్ గా జరుగుతున్న వేళ.. ఫైళ్లు మాయం కావడం ఆందోళన కలిగిస్తోంది.నాడు విచారణ పేరుతో తీసుకెళ్లిన ఫైళ్లను మాయం చేసి ఉంటారన్న అనుమానాలు పెరుగుతున్నాయి. కేవలం కేసుల భయంతోనే ఇలా చేసి ఉంటారన్న అనుమానాలు ఉన్నాయి.సిఆర్డిఏ వ్యవహారాలకు సంబంధించి మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక బాధ్యతలు తీసుకుంటున్నారు. ఈ తరుణంలో సిఆర్డిఏ కార్యాలయంలో ఇంజనీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ, ఎస్టేట్.. ఇలా పలు విభాగాల ఫైల్స్ కనిపించడం లేదు. దీనిపై అధికారులు మంత్రి నారాయణ కు ఫిర్యాదు చేశారు. ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంపై గత వైసిపి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబుపై అక్రమ కేసుల్లో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు ఒకటి. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలో అవకతవకలకు పాల్పడ్డారు అన్నది అప్పటి వైసీపీ ప్రభుత్వ ఆరోపణ. ఆ కేసులో చంద్రబాబుతో పాటు మంత్రి నారాయణ పేరును కూడా చేర్చారు. అప్పట్లో విచారణ నిమిత్తం సి ఆర్ డి ఏ నుంచి చాలా ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు అవే ఫైళ్లు కనిపించకపోవడం విశేషం.మొన్ననే మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైళ్లు దగ్ధమయ్యాయి. ఈ కేసును ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. సిఐడి దర్యాప్తు సైతం కొనసాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సిఆర్డిఎఫ్ ఫైళ్లు సైతం మాయం కావడం ఆందోళన కలిగిస్తోంది.

# 40 రోజులు 4 సార్లు...

కడప, ఆగస్టు 5,జగన్ చర్యలు వైసీపీ శ్రేణులకు అంతుపట్టడం లేదు. ఆయన పట్టుమని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఉండడం లేదు. తరచూ బెంగుళూరు వెళ్లిపోతున్నారు. ఆ పర్యటనలకు సంబంధించి షెడ్యూల్ సైతం బయటకు రావడం లేదు. అక్కడకు ఏం పని మీద వెళ్తున్నారో కూడా చెప్పడం లేదు. గత 40 రోజుల్లో నాలుగు సార్లు బెంగళూరు వెళ్లడం హాట్ టాపిక్ గా మారింది. ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు.ఈ తరుణంలో స్పీకర్‌ఎంపికకు కూడా జగన్ హాజరు కాలేదు. అదేరోజు బెంగళూరు వెళ్ళిపోయారు. సాధారణంగా స్పీకర్ ఎంపికలో ప్రతిపక్షానిదే కీలక పాత్ర. కానీ స్పీకర్ గా ఎంపికైన అయ్యన్నపాత్రుడు వైసీపీని ఉద్దేశించి దారుణంగా మాట్లాడారంటూ ఆక్షేపిస్తూ అదేరోజు బెంగళూరు వెళ్ళిపోయారు జగన్. అదే స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలని కోరుతూ లేఖ రాశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే పులివెందుల వెళ్లారు జగన్. అక్కడ నుంచి బెంగళూరు వెళ్ళిపోయారు. ఈ నలభై రోజుల వ్యవధిలో నాలుగు సార్లు బెంగళూరు వెళ్లడం కొత్త అనుమానాలకు తావిస్తోంది. ఇందులో పొలిటికల్ అజెండా ఏదైనా దాగి ఉందా? అని సొంత పార్టీ శ్రేణులే అనుమానించే దాకా పరిస్థితి వచ్చింది. రకరకాల కారణాలు చెబుతూ ఇప్పటివరకు జగన్ బెంగళూరు బాట పట్టారు. ఇప్పుడు మాత్రం కారణం చెప్పకుండానే వెళుతున్నారు. దీనిపై రకరకాల ఊహాగానాలు రేగుతున్నాయి.ఇటీవలే బెంగళూరు నుంచి తాడేపల్లి కి వచ్చారు జగన్. పాస్ పోర్ట్ రెన్యువల్ చేయించుకోవాలని చెప్పి వచ్చారు. ఆ పని అయిపోయిన వెంటనే తిరిగి బెంగళూరు పయనమయ్యారు. బెంగళూరులో జగన్ కు ప్యాలెస్ ఉంది. యలహంక ప్రాంతంలో భారీ భవంతిని నిర్మించారు. బెంగళూరు వెళ్తే అక్కడే బస చేస్తున్నారు. కానీ అక్కడ జగన్ ఎవరిని కలుస్తున్నారు? ఏం చర్చలు జరుపుతున్నారు? అన్నది మాత్రం బయటకు చెప్పడం లేదుఅయితే జగన్ బెంగుళూరు వెళుతున్నది పక్కా పొలిటికల్ అజెండా తోనే అని ప్రచారం అయితే జరుగుతోంది. ముఖ్యంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. తన సన్నిహితుడైన డీకే శివకుమార్ డిప్యూటీ సీఎం గా ఉన్నారు. ఆయన ద్వారా కొన్ని విషయాల్లో లాబీయింగ్ చేసుకునేందుకే జగన్ తరచూ బెంగళూరు వెళుతున్నారని ప్రచారం మాత్రం జరుగుతోంది. అయితే దీనిపై డీకే శివకుమార్ ప్రత్యేక ప్రకటన చేయాల్సి వచ్చింది. తనను ఇంతవరకు జగన్ కలవలేదని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలకు దిగుతామని కూడా హెచ్చరించారు. దీంతో ఈ ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది.జగన్ ఇండియా కూటమికి దగ్గరవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొన్న ఢిల్లీలో జరిగిన ధర్నాకు కాంగ్రెస్ మినహాయించి అన్ని ఇండియా కూటమి పార్టీలు హాజరయ్యాయి. అటు కాంగ్రెస్ కు సైతం జగన్ దగ్గర అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు తెలంగాణ కాకుండా కర్ణాటకకే జగన్ క్యూ కట్టడం కూడా కొత్త అనుమానాలకు తావిస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు సన్నిహితుడు అన్న ముద్ర ఉంది. అందుకే జగన్ బెంగళూరు నగరాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కానీ ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.



# పోస్టింగ్ లకోసం పోలీసులు ఎదురుచూపులు

కర్నూలు, తిరుపతి, ఆగస్టు 5, మొన్నటి సార్వత్రిక ఎన్నికలు పోలీసు అధికారులకు పంట పండించాయంట. ఏకంగా స్టేషన్ మామూళ్ల పేరుతో లక్షలాది రూపాయాలు వసూలు చేశారంట. అయితే ఎన్నికల తర్వాత అధికారం మారడంతో బలవంతంగా వసూళ్లు చేసిన పోలీసు అధికారులు పోస్టింగుల కోసం ఇప్పుడు నానా పాట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. సాక్షాత్తూ హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య దగ్గర సైతం వసూళ్లకు పాల్పడ్డారన్న ప్రచారం జరుగుతోంది. రాయలసీమ వ్యాప్తంగా స్టేషన్‌కు 10 లక్షల నుంచి 50 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో బలవంతపు వసూళ్లతో రాయలసీమ పోలీసులు అత్యధికంగా లబ్ధి పొందారన్న ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారులను జిల్లాలు మార్చారు. ఇందులో డీఎస్పీ, సిఐ, ఎస్ఐ స్థాయి అధికారులు ఉన్నారు. అయితే చాలామంది వైసీపీ ప్రజా ప్రతినిధులు అప్పట్లో తమకు ఉపయోగ పడతారని కొందరు అధికారులను అడిగి మరి తమ సెగ్మెంట్లలో వేయించుకున్నారు. అది ఇప్పుడు వికటించిందని అంటున్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం బదిలీల సందర్భంగా అధికారుల లీలలు బయటపడుతు న్నాయి. సత్యసాయి జిల్లా అధికారుల లీలలు అయితే అంతా ఇంతా కాదు. నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందుపురం సెగ్మెంట్ పరిధిలో అన్ని స్టేషన్లకు టీడీపీ నుంచి 10 లక్షలు వైసీపీ నుంచి ఐదు లక్షలు తీసుకున్నారంట. ఓ సిఐ తన కింది స్థాయి సిబ్బం దికి ఆ డబ్బుల్లో వాటా పంచకపోవడంతో వారే ఆ వివరాలు బయటపెడుతున్నారు.ఓ సిఐ అయితే ఎన్నికల బదిలీలలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చిన తర్వాత జూద కేంద్రాలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చారంట. ఏకంగా ఓక్కో క్లబ్ నిర్వాహకుడి నుంచి 10 నుంచి 20 లక్షలు వసూలు చేసి నడుపుకోవడానికి అనుమతులు ఇచ్చారంట. అయితే ప్రస్తుతం అదే అధికారిని అన్నమ య్య జిల్లాకు తీసుకురావడానికి జూద కేంద్రాల నిర్వాహకులు భారీ ఎత్తున లాబీయింగ్ చేస్తున్నారంట. సత్య సాయి జిల్లాలో ఓ మహిళ పోలీస్ అధికారి అయితే ఎన్నికలకు ముందు టీడీపీ అభ్యర్థిని 10లక్షలు డిమాండ్ చేసిందంట. ఆ అభ్యర్థి అముందుగా నాలుగు లక్షలు, తర్వాత మరో లక్ష ఇచ్చాడంట. అయితే పలితాల తర్వాత అదే మహిళ అధికారి డబ్బులు వెనక్కి ఇవ్వడానికి వెళితే అయన తీసుకోకుండా.. అమ్మా దయచేసి మీరు సెలవు పెట్టి వెళ్ళమని చెప్పారని జిల్లాలో ప్రచారం జరుగుతుంది. ఇక ప్రస్తుతం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. వారి వద్ద నుంచి పాతిక లక్షల వరకు స్టేషన్ మాముళ్ల పేరుతో డబ్బులు తీసుకోన్నట్లు ప్రచారం జరుగుతుంది.అనంతపురం జిల్లాలో సైతం ఇదే విధంగా ప్రతి స్టేషన్ అధికారులు 10-20 లక్షల వరకు తీసుకున్నారంట. ఇక కొంతమంది జిల్లా పోలీస్ బాస్ లు అయితే ఏకంగా పార్టీ పరంగా డబ్బులు పంపమని డిమాండ్ చేశారంట. తిరుపతి జిల్లాలో ఎన్నికల సమయంలో పనిచేసిన తాత్కాలిక బాస్ అయితే పెద్ద మొత్తంలో అదికార ప్రతిపక్ష పార్టీనుంచి వసూలు చేసాడని అంటున్నారు. ఎస్ సి రిజర్వుడు నియోజకవర్గాలలో సైతం ఐదు లక్షల వరకు తీసుకున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాకు సంబంధించి ఇదే తతంగం నడిచింది. గతంలో అన్నమయ్య జిల్లాలో పనిచేసిన సీఐ స్థాయి అధికారికి చంద్రబాబు మీద కేసులు పెట్టినందుకు అక్షరాలా కోటి రూపాయలు ముట్టాయని ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం అంగల్లు, పుంగనూరు, కుప్పం గొడవల కేసుపై సీనియర్ ఇంటలిజెన్స్ అధికారితో దర్యాప్తు జరుగుతుం దంట. ఈ దర్యాప్తులో అన్నమయ్య , నోరు వెల్లబెడుతున్నారంట. కానిస్టేబుల్ పై దాడి చేసింది కూడా తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ముసుగులో ఉన్న వైసీపీ కార్యకర్తలే అని వీడియో ఫుటేజ్ ద్వారా గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం.చిత్తూరు నగరంలో పనిచేస్తున్న ఓ సిఐ వైసీపీకి అనుకూలంగా పనిచేసినప్పటికి టీడీపీ వారి దగ్గర డబ్బులు గుంజాలని చూశాడంట. అయితే ఇచ్చే ప్రసక్తే లేదని టీడీపీ వారు తెగేసి చెప్పారంట. దాంతో పోలింగ్ రోజు తన పరిధిలో టిడిపి వారిపై దాడులు జరిగిన ఆ సిఐ పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈ విషయమై సదరు టీడీపీ ఎమ్మెల్యే సీఎంకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పలమనేరు, కుప్పం లో ఇదే పరిస్థితి.. నెల్లూరు మాజీ ప్రజా ప్రతినిధి మాముళ్లు ఇవ్వలేదని ఒక ఆట ఆడుకున్నారు. పోలింగ్ రోజు గొడవలు జరుగుతున్నాయని పోన్ చేస్తే నో రెస్పాన్స్ అని అయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారిప్పుడు.తీడప, కర్నూలు జిల్లాలలో అయితే సర్కిల్ స్టేషన్ కు 10లక్షలు, ఇండిపెండెంట్ స్టేషన్ కు ఐదు లక్షలు, డిఎస్పీ స్థాయి అధికారికి 25లక్షలు లెక్కన వసూలు చేసారంట. పులివెం దులపరిధిలో ఈ వ్యవహారం నడిచిందంట. 2019 లో ఈ ప్రలోభాల పర్వాన్ని వైసీపీనే ప్రారంభించిందని ..అంతకు మునుపు కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చే వారని చెప్తున్నారు. అప్పట్లో పోలీసులను మచ్చిక చేసుకోవడానికి రాష్ట వ్యాప్తంగా వైసీపీ మామూళ్ల మొత్తం పెంచి మరీ పంచిందని. దానిని 2024లో సైతం అమల యిందని అంటున్నారు. తాజాగా పోస్టింగుల కోసం గత ఎన్నికలలో భారీగా సంపాదించిన వారంతా ఎమ్మెల్యేలుక వద్దకు పోయి మాకు ఫలానా స్టేషన్ ఇవ్వండి టోకున ఇంత ఇస్తామని ప్రపోజల్స్ పెడుతున్నారంట. అయితే ట్రాన్స్‌ఫర్ల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో ఎమ్మెల్యేలు ఆ తతంగం జోలికి పోవడం లేదంటున్నారు.

# వెంటాడుతున్న పాపాలు...

హైదరాబాద్, ఆగస్టు 5, ఆంధ్రప్రదేశ్‌లో తాజా మాజీలకు ఇప్పుడు పెద్ద చిక్కు వచ్చి పడింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అధికారంలో ఉండగా చేసిన తప్పిదాల కారణంగా ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు.ఏపీలో తాజా మాజీలను కేసులు వెంటాడుతున్నాయి. ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయ్యామన్న బాధ నుంచి తేరుకోక ముందే తాజా మాజీ అందరిపై కేసులు నమోదవడంతో పాటు, నేతలందరి చుట్టూ వివాదాలు వెంటాడుతున్నాయి. దీంతో ఓడిపోయామన్న బాధ నుంచి ఇప్పుడిప్పుడే బయట పడుతున్న వేళ తాజాగా అధికారంలో ఉండగా చేసిన తప్పిదాలు, వచ్చిన ఆరోపణలపై నేతలందరికీ నోటీసలు అందుతున్నాయి. కేసులు నమోదు అవడంతో తాజా మాజిల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో నేతలు మొత్తం నియోజకవర్గం నుంచి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తాజా పరిణామాలతో నేతలంతా ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారుఏపీలో వైసీపీ ఘోర పరాజయంతో పార్టీలోని నేతలందరికీ కేసులు భయం వెంటాడుతూనే ఉంది. ఇప్పటి వరకు దాదాపుగా 50 మంది కీలక నేతలపైన పోలీస్ కేసులు నమోదయ్యాయి. అలాగే తీవ్రమైన ఆరోపణల నడుమ కొంతమంది నేతలు ఇప్పటికి ఆచూకీ లేకుండా పోయింది. ఇక మరికొందరు నేతలు వివాదాల నడుమ కోర్టులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం మారి కొద్ది నెలలు కాగానే చిక్కుల్లో ఇరుక్కున్నామని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దూకుడుగా అడుగులు వేస్తోంది. అప్పట్లో విమర్శలు వివాదాలు ఆరోపణలకు కారణమైన అందరి నేతలపై విచారణకు ఆదేశించింది. అందులో భాగంగానే మాజీ మంత్రి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చుట్టూ మదనపల్లె ఫైల్స్ దహనం కేసు చుట్టుకొంది. దీంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన వ్యవహారంలోనే ఈ మొత్తం

## తాజా నేతలకు వరుస కష్టాలు

అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫైల్స్ దహనానికి తెర వెనక ఉండి కథ నడిపించారని ఆయన అనుచరుల పైన ఇప్పటికే పోలీస్ కేసులు నమోదయ్యాయి. అందుకు సంబంధించి పలువురు నేతలను సైతం ఇప్పటికే పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేస్తూ ఉన్నారు.ఇక విశాఖపట్నం మాజీ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ చుట్టూ కిడ్నాప్ వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. గతంలో ఎంవివి కుటుంబాన్ని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని, కుటుంబం మొత్తాన్ని బెదిరింపులకు దిగి హత్యాయత్నానికి పాల్పడ్డారన్న అరోపణల నడుమ గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున వివాదం చెల్లరేగింది. దీంతో అప్పటి కేసును రీ ఓపెన్ చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తాజాగా అప్పటి హత్యాయత్నం, కిడ్నాప్ కేసులో నిందితుడిగా ఉన్న అతని విచారించి ప్రస్తుతం కేసును రీ ఓపెన్ చేసే దిశగా పోలీసులు అడుగులు వేస్తున్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆదేశాలతోనే ఎంవివి కేసును తిరగ తోడేందుకు అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పైన కేసు నమోదు అయింది. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఈవీఎం మిషన్ ధ్వంసం అలాగే హత్యాయత్నానికి సంబంధించి ఆయనపై కేసు నమోదు కావడంతో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి నెల్లూరు జైలుకు తరలించారు. ఇక మాజీ మంత్రి కొడాలి నాని పైన పోలీసులు కేసులు నమోదు చేశారు. లిక్కర్ గోడౌన్ లీజ్ వ్యవహారంలో కొడాలి నాని బెదిరింపులు గురిచేశారని ఆయనకు కేసు నమోదు చేయడంతో ప్రస్తుతం నాని కోర్టును ఆశ్రయించారు .ఇక మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చుట్టూ వివాదాలు

# టీటీడీ నకిలీ నియామక పత్రాలు...

## చిక్కుల్లో మాజీ మంత్రులు

విజయవాడ, ఆగస్టు 5, మాజీ మంత్రులు రోజా, అనిల్ కుమార్ యాదవ్ చిక్కుల్లో పడ్డారు. ఇద్దరిపై భారీగా ఫిర్యాదులు వచ్చాయి.. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వినతుల స్వీకరణలో బాధితులు జనసే పార్టీ ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి ఫిర్యాదు చేశారు. టీటీడీలో ఉద్యోగాల ఇప్పిస్తామని చెప్పి మాజీ మంత్రులు రోజా, అనిల్ కుమార్ యాదవ్‌ల పేరుతో గీతా మాధురి అనే మహిళ ఒక్కొక్కరి నుంచి రూ.5లక్షలు వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. దాదాపు 40మంది దగ్గర డబ్బులు తీసుకుని.. అప్పటి ఈవో ధర్మారెడ్డి సంతకాలతో నియామక పత్రాలు, ఐడీ కార్డులు ఇచ్చి మోసం చేసినట్లు ఫిర్యాదు చేశారు.గతంలోనే ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. తాము చెల్లించిన రూ.5లక్షలు తిరిగి ఇప్పించి తమకు న్యాయం చేయాలని వారు రిక్వెస్ట్ చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే నాగమాధవి వెంటనే విజయవాడ పోలీసు కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు.. బాధితులకు న్యాయం చేయాలని, నకిలీ నియామక పత్రాలపై విచారణ చేపట్టాలన్నారు. తాను పనిచేస్తున్న కంపెనీ తనతో పాటు చాలామంది ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలేదని.. ఆరు నెలలుగా ఇబ్బంది పడుతున్నామని విజయవాడకు చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ వినతిపత్రం అందజేశారు. పెనుకొండ మండలం నాగలూరుకు చెందిన పల్లపు మంజునాథకు తాతల ద్వారా సంక్రమించిన 5 ఎకరాల భూమిని తన చిన్నాన్న అయిన శనివారమప్ప వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి దౌర్జన్యంగా తీసుకున్నారని జనసేన పార్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ నేత నాగలూరు బాబురెడ్డి ద్వారా బెదిరింపులు చేసి రికార్డులు మార్చారని, తనకు న్యాయం చేయాలని కోరారు. 2024 జనవరిలో పశు సంవర్ధక శాఖలో అసిస్టెంట్లకు సంబంధిన పోస్టుల విషయంలో వైఎస్సార్‌సీపీ నేతలు అన్యాయం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. . మొదటి లిస్టులో సెలక్ట్ చేసి సర్టిఫికేట్ ధ్రువీకరణ కూడా పూర్తయిన వారిని తుదిలిస్టులో తొలగించారని, ఆ పోస్టులను కొందరికి అమ్ముకున్నారని చెప్పారు. ఉమ్మడి కడప జిల్లాలో 210 పోస్టులకు 137 మంది పేర్లు తొలగించారని, తమకు న్యాయం చేయాలని కోరారు.వైఎస్సార్‌సీపీ నేతలు కడప జిల్లాలోని పోలతల దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు విషయంలో నిబంధనలు పట్టించుకోకుండా.. అర్హత లేని వారికి ఇష్టానుసారం పోస్టును కట్టబెట్టారని, రాత పరీక్ష రాసిన వారికి అన్యాయం చేశారని జనార్ధన్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.. తమనకు న్యాయం చేయాలన్నారు. జనసేన పార్టీ సరికొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చింది.. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధి ఒకరు అందుబాటులో ఉంటారు.. ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేయొచ్చు.

# దివ్యాంగుల శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ,కాకినాడ స్మార్ట్ సిటి పరిధిలో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఈ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులతో మాట్లాడి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిభిరాలను నిర్వహిస్తున్నామని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ పాతంశెట్టి నారాయణమూర్తి తెలియచేసారు. 2వ తేదిన పిఠాపురంలోను, 3వ తేదిన జగ్గంపేటలోను ఈ శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. 4వ తేదిన కాకినాడ అంబేద్కర్ భవన్లో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరూ, అధికారు లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గోన్నారు

## ఫ్యామిలీ డాక్టర్ సేవలను పరిశీలించిన ఆర్ బి ఎస్ కె.వైద్య సేవలను పరిశీలిస్తున్న వైద్యాధికారి కాంతారావు నాయక్.



నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:– మండల కేంద్రంలోని రుద్రవరం 1 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఆర్ బి ఎస్ కె డాక్టర్ కాంతారావు నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం అమలుతీరును మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి, జడ్పీ హైస్కూల్ కస్తూరిబా బాలికల పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలను క్రమం తప్పకుండా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ రాణి, సిహెచ్ఓ హరిప్రియ, వైద్య సిబ్బంది ప్రశాంత్, లక్ష్మీదేవి, భాష మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం.

### పిల్లల తల్లులతో మాట్లాడుతున్న వైద్య అంగన్వాడి సిబ్బంది.



నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–తల్లిపాలతో బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్య, అంగన్వాడి సిబ్బంది అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముత్తులూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి 2 కేంద్రంలో పిల్లల తల్లులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వైద్య అంగన్వాడి సిబ్బంది మాట్లాడుతూ పిల్లలకు తల్లి యొక్క ముర్రుపాలు పట్టడం వలన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉత్తేజంగా ఎటువంటి రోగాల బారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంపొందించుకొని చాలా ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. అలాగే పిల్లల పట్ల వారి తల్లులు చాలా జాగ్రత్తగా వైద్యాధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రాజకుమారి, ఎమ్ ఎల్ హెచ్ పి సుస్మిత రాణి, మహిళా పోలీస్ లలితా కుమారి, అంగన్వాడి ఆయాలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొర్నిపాడు తహశీల్దారు గా ఎస్.సుభద్ర. బాధ్యతలు స్వీకరణ..



దొర్నిపాడు,ఆగస్టు:05, శ్రీ ప్రస్థానం న్యూస్ :– దొర్నిపాడు మండల తాసిల్దార్, గా సుభద్ర,సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వర్తించే తహశీల్దార్ ఎస్. నాగ రాజు, అనంతపురం జిల్లా కు బదిలీ పై వెళ్ళారు. నూతన తహశీల్దార్, గా బాధ్యతలు చేపట్టినా సుభద్ర,కి డి.టి.వెంకట రవి, అధ్వర్యంలో రెవెన్యూ దిబ్బంది, స్వాగతం పలికి పుష్ప గుచ్చ అందజేశారు.. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో రెవిన్యూ పరమైనా సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, ఎం.చిన్న మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ మాదవి, జూనియర్ అసిస్టెంట్, జీ. చిన్న గోవిందులు, వీ ఆర్ ఓ.లు సావిత్రి, రాధ, సాంబ శివుడు,నాగేష్ గేష్,మురళీ, నారాయణ స్వామి, రేవనుర్, మహేష్, ప్రవీణ్,రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ,పాల్గొన్నారు..



# మట్టిరోడ్లకు సీసీ సౌబగులు



శ్రీ ప్రస్థానం–గడివేముల:– ఆగస్టు 6:– పల్లెల్లోని మట్టి రోడ్ల రూపురే ఖలు మారనున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో పల్లెల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ కార్యాచర ణకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే మండల పరిధిలోని దుర్వేసి గ్రామంలో తెలుగుదేశం నాయకులు కృష్ణయాదవ్, శ్రీనివాసులు యాదవ్, కృష్ణారెడ్డి వారి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఏఈ భాస్కర్ సోమవారం డ్రైనేజీ కాలువలను మరియు రోడ్డు వేయవలసిన స్థలాన్ని పరిశీలించారు. నూతన సిసి రోడ్ల నిర్మాణానికి అంచనాలు వేసి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఏఈ భాస్కర్ తెలిపారు.

## శ్రావణమాసం సందర్భంగా శివచతుస్సప్తాహ భజనలు

శ్రీశైలం ఆగస్టు05:శివనామస్మరణ అత్యంత విశిష్టమైనది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని లోక కల్యాణం కోసం ప్రతీ సంవత్సరం శ్రావణ మరియు కార్తికమాసాలలో దేవస్థానం శివచతుస్సప్తాహ భజనలు నిర్వహిస్తోంది. అంటే నెల పూర్తిగా రేయింబవళ్లు నిరంతరంగా ఈ భజన సాగుతుంది. ఈ పవిత్ర



అఖండ భజనలు శ్రావణమాస ప్రారంభం సందర్భంగా ఆలయప్రాంగణంలోని వీరశిరోమండవంలో ప్రారంభమయ్యాయి. భాద్రవద శుక్ల పాడ్యమి(04.09.2024)న ముగించబడుతాయి.ఈ ప్రారంభ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ డి. పెద్దిరాజు, అర్చకస్వాములు, అధికారులు పాల్గొన్నారు.కాగా ఈ భజనలో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు సంకల్పాన్ని పఠించారు. అనంతరం భజనకార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణవతిపూజను జరిపించబడింది.ఆ తరువాత శాస్త్రోక్తంగా చండీశ్వరస్వామివారికి విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ పూజల అనంతరం శివప్రణవ పంచాక్షరీనామ భజనను ప్రారంభించబడింది.కాగా కర్నూలు నగరానికి చెందిన అయిదు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేయడానికి అవకాశం కల్పించబడింది.శ్రీసుంకులమ్మదేవి భజన మండలి వారు (05.08.2024 నుండి 09.08.2024వరకు), శ్రీ రామాంజనేయ భజనమండలివారు (09.08.2024 నుండి 13.08.2024 వరకు), శ్రీ లక్ష్మీ చెన్నకేశవ నాటక కళా భజన మండలి వారు (13.08.2024 నుండి 17.08.2024 వరకు), శ్రీ చెన్నకేశవ నాటక కళా భజన మండలి వారు ( 17.08.2024 నుండి 21.08.2024 వరకు శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి వారు (21.08.2024 నుండి 25.08.2024వరకు), శ్రీశైలమల్లికార్జున భజనసంఘ్, బళ్ళారి, కర్ణాటక వారు ( 25.08.2024 నుండి 28.08.2024 వరకు) మల్లికార్జున భజన సంఘం, సుంకేశ్వరాహాల్, రాయచూరు జిల్లా మరియు ప్రభులింగ సేవా సంఘం గోపన దేవర హళ్లి, రాయచూరు

## శ్రావణమాసోత్సవాలు ప్రారంభం





శ్రీశైలం ఆగస్టు05 శ్రావణమాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ శ్రావణమాసోత్సవ నిర్వహణకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి.భక్తులకు వసతి. మంచినీటిసరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, సాధారణ రోజులలోస్వామిఅమ్మవార్ల ఆర్జితసేవలు, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగు మొదలైనవాటికి సంబంధించి పలు ఏర్పాట్లు చేయబడ్డాయి.కాగా ఈ రోజు వేకువజామునుంచే భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. పలువురు భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటున్నారు.దర్శనం ఏర్పాట్లు :× వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాతఃకాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి భక్తలకు దర్శనాలు కల్పించడుతున్నాయి. ఈ సాయంకాలం గం. 4,00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగించడం జరుగుతుంది.మొత్తం నాలుగు క్యూలైన్ల వరుసలలో భక్తులకు దర్శనాలు కల్పించబడుతున్నాయి.భక్తుల సౌకర్యార్థం క్యూకాంప్లెక్సోని భక్తులకు నిరంతరం మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేయుబడుతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శ్రావణశనివారాలు, శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమవారాలు, స్వాతంత్ర్య దినోత్సవం, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో (మొత్తం 16 రోజులపాటు) గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చనలు, పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి.అభిషేకాలు నిలుపుదల చేసిన నిర్దిష్టరోజులలో ( 15.08.2024 నుంచి 19.08.2024 వరకు అనగా అయిదురోజులుమినహా) రోజుకు నాలుగు విడుతలుగా స్వామివార్ల స్పర్శదర్శనం కల్పించబడుతుంది.ఈ స్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు కేవలం ఆన్లైన్లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.స్పర్శదర్శనం టికెట్లు మరియు ఆర్జితసేవాటికెట్లను లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా భక్తులు పొందవచ్చు.శ్రావణ మాసంలో రద్దీ అంతగాలేని సాధారణ రోజులలో మొత్తం 14 రోజులు) ఆర్జిత అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చనలు యధావిధిగా జరిపించబడుతాయి.సిబ్బందికి ప్రత్యేక విధులు:భక్తులకు సేవలు అందించేందుకుగాను శ్రావణమా సంలో రద్దీరోజులందు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.ఈ రద్దీరోజు లలో దాదాపు కార్యాలయపు సిబ్బంది అందరు కూడా ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్నారు. –2–అన్నప్ర సాద వితరణ:× భక్తులకు అన్నప్రసాదవితరణ భవనములో ఉదయం గం.10.30ల నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడు తోంది. అలాగే అన్నప్రసాదవితరణ భవనములో రాత్రి గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

## వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని హరించేందుకు కేంద్రం కుట్ర

### జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్

కర్నూలు ఆగస్టు 05: వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని హరించేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ విమర్శించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులతో సమావేశమై ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింలను రెండవ తరగతి పౌరులుగా మార్చేందుకు కుట్ర చేస్తుందని హిందుత్వ ఎజెండాలో



భాగంగా ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు సిద్ధమైందని విమర్శించారు. ఇందుకోసం వక్ఫ్ బోర్డులపై గురి పెట్టిందని దేశంలోని వక్ఫ్ బోర్డు ఆస్తుల స్వాధీనానికి కుతంత్రాలు చేస్తుందని ఇందులో భాగంగానె వక్ఫ్ ఆస్తుల ధ్రువీకరణ నిర్ధారణ బోర్డుల అధికారాలను కుదించేందుకు వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించిందని ఇందుకు కేంద్ర క్యాబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపిందని దీంతో త్వరలోనే పార్లమెంటులో సవరిత చట్టాన్ని ప్రతిపాదించనున్నారని తెలియజేశారు. ఇకపై వక్ఫ్ ఆస్తులను తమ సొంతవిగా చెప్పుకునేందుకు వీలు లేకుండా చట్టాన్ని మోడీ ప్రభుత్వం సవరిస్తుందని సయ్యద్ నవీద్ తెలియజేశారు. అనంతరం సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల పర్యవేక్షణలో జిల్లా మెజిస్ట్రేట్లకు అధికారాలు ఇవ్వాలని భావిస్తుందని కేంద్ర వక్ఫ్ మండలి, రాష్ట్ర వక్ఫ్ బోర్డులో మహిళా ప్రాతినిధ్యం పెంచే నెపంతో సంబంధిత చట్టాన్ని సంస్కరించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని సవరణ బిల్లుకు ఆమోదం లభిస్తే గనుక ఏ ఆస్తిని కూడా తమ సొంత ఆస్తిగా చెప్పుకునేందుకు వక్ఫ్ బోర్డుకు అధికారం ఉండదు. ప్రతిపాదిత సవరణల ప్రకారం వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్ధారణ తప్పనిసరి అవుతుంది. దేశవ్యాప్తంగా ముస్లింల కోసం ఓ వ్యక్తి అందజేసే స్థలం లేక ఆస్తిని నియంత్రించేందుకు వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. గత యూపీఎ ప్రభుత్వ హయాంలో వక్ఫ్ చట్టం కింద అదనపు అధికారాలను కల్పించారు. కానీ ప్రస్తుతం మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు నిర్వీర్యానికి కసరత్తు చేస్తుందని ఆస్తుల దుర్వినియోగాన్ని నివారించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న 30 వక్ఫ్ బోర్డులు ఉన్నాయని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీ గారు ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రియాజుద్దీన్ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్సీ బజారన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై మొదలవారు పాల్గొన్నారు

## అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య.

ఆళ్లగడ్డ, ఆగస్టు:05, శ్రీ ప్రస్థానం న్యూస్:–దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామానికి చెందిన రాగుల నాగేంద్ర (36) అనే కౌలు రైతు అప్పుల బాధ తాళలేక శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గ్రామంలో నాగేంద్ర గత రెండేళ్లుగా నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిరప, జొన్న పంటలను సాగు చేస్తున్నాడు. ఏటా దిగుబడులు సరిగా రాక సుమారు



రూ.14 లక్షలు అప్పులు చేశాడు. ఇక అప్పులు తీర్చలేనని మనస్తాపంతో ఆళ్లగడ్డకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లిపోయిన నాగేంద్ర మార్కెట్ యార్డులోకి వెళ్లి శనగల మాత్ర వేసుకున్నాడు. అనంతరం తాను చనిపోతున్నానని భార్య లక్ష్మీదేవికి ఫోన్ చేశాడు. వెంటనే కుటుంబీకులు అక్కడికి చేరుకొని స్థానిక వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతు డికి భార్యతో పాటు నాగశేషుడు, యామిని అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నగీనా, తెలిపారు..

## మృతురాలికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

### మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానన్నా ఎమ్మెల్యే.



నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–మండల పరిధిలోని చిలకలూరి గ్రామంలో టిడిపి కార్యకర్త ఆకుల హుస్సేన్సా భార్య ఆకుల రోషన్ బి గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందిందన్న విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం అక్కడికి వెళ్లి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మృతి చెందిన రోషన్ బి కుటుంబానికి మేము అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవిడ ఓ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ( వి ఆర్ ఏ )

### అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ ఏ. ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజు నాయుడు......





శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇన్చార్జి : చెన్నయ్య పాణ్యం నియోజకవర్గ పరిధిలోని స్థానిక గడివేముల తాసిల్దార్ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారింది , మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనుకున్నారో ఏమో గానీ , ఎవరైతే మాకేంటి అన్నట్లుగా ఉంది వ్యవహారం అంటున్న రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజనాయుడు ఈ సందర్భంగామాట్లాడుతూ......గడివేముల మండల కేంద్రానికి చెందిన పుట్టుకతోనే అంథురాలు గువ్వల నాగఅంజనమ్మ సన్నాఫ్ : రామాంజనేయులు, కష్టపడి చదివి 2014లో గడివేముల మండల ఎంఆర్ఓ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్నారు,గత కొంత కాలంగా గడివేమల ఏంఆర్ఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎల్లా సుబ్బయ్య , అటెండర్ తిమ్మరాజు అంథురాలనే నెపంతో హేళన చేస్తూ , వారు మధ్యాహ్నం భోజన సమయంలో తిన్న ప్లేట్లను , క్యారియర్లను కడిగిస్తూ , ఇదే వీఆర్ఏ నాగ అంజనమ్మ తల్లి కార్యాలయంలోనే వంట చేయించుకొని తింటూ పేట్రేగిపోతున్నారనీ , ఓ అంథురాలైన మహిళకు బాసటగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ నాయకులు నిలిచారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757